T/AP/2024/0929/688/1180


G.Rajesh
CMD, INB MEDIA GROUP


# INB TIMES


తెలుగు దినపత్రిక   Telugu Daily News Paper







ప్రచురణ: , తెలంగాణ   సంపుటి : 03   సంచిక : 108   ఎడిటర్ : జి.రాజేష్   గురువారం 22 మే 2025   పేజీలు : 6   వెల రూ. 4.00




## విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

- యోగా మన వారసత్వ ప్రక్రియ
- అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే
- సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఐయన్‌బి టైమ్స్ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు.

- మిగతా 2లో పేజిలో

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- ఉరుములు,మెరుపులతో దంచికొట్టిన వాన
- లోతట్టు ప్రాంతాలు జలమయం..
- ట్రాఫిక్‌కు అంతరాయం
- తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం




హైదరాబాద్,**ఐయన్‌బి టైమ్స్** :హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో

- మిగతా 2లో పేజిలో

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

- కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు



నల్లగొండ,**ఐయన్‌బి టైమ్స్** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు

- మిగతా 2లో పేజిలో

## రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ




# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్







హైదరాబాద్,ఎ**ఐయన్‌బి టైమ్స్**

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భం గా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం




- ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు
- నోటీసులు అందాక స్పందిస్తా..వచారణకు హాజరవుతా
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ




## ఆపరేషన్ సిందూర్ తో చైనాతో మరింత బంధం

పాక్, చైనా కారిడార్ విస్తరణకు పాక్ ఒప్పందం

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

- దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత
- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు
- పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు
- జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజలు





మిగతా 2లో

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

న్యూఢిల్లీ,మే21 గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు.

## రెండ్రోజుల పాటు తెలుగు

# రాష్ట్రాల్లో భారీ వర్షాలు

విశాఖపట్టణం/హైదరాబాద్,మే21 తెలుగు రాష్టాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్టాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

(మొదటి పేజి (తరువాయి)

బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు.

## కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

హైదరాబాద్,మే21:కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ..కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు.

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజి (తరువాయి)




ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్‌ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎంచెప్పారు.



# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజి (తరువాయి)

గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమిషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమిషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమిషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమిషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



కుడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

## ఆపరేషన్ సిందూర్ తో చైనాతో మరింత బంధం

న్యూఢిల్లీ,మే21భారతదేశంతో ఉద్రిక్తత మధ్య, పాకిస్థాన్ చైనాతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిని పాకిస్థాన్ తన విజయాలలో ఒకటిగా భావిస్తోంది. వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు సహా అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి పాకిస్థాన్ అంగీకరించింది. పాకిస్థాన్ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మంగళవారం చైనాలో వాంగ్ యితో పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సమావేశం తర్వాత చైనాతో వాణిజ్య ఒప్పందం ప్రకటించారు. చైనాతో జరిగిన సమావేశంలో ఆర్థిక ఒప్పందాన్ని బలోపేతం చేయడమే కాకుండా, చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ఆఫ్ఘనిస్తాన్‌కు విస్తరించాలని కూడా నిర్ణయించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీనితో పాటు, రెండు దేశాలు స్థిరత్వం, శాంతిని కాపాడుకోవడంపై కూడా చర్చించాయని వెల్లడించింది. వాణిజ్యం, పెట్టుబడి, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ఇతర రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి చైనా, పాకిస్థాన్ అంగీకరించాయని పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భేటీలో సిపెక్ విస్తరణపై నిర్ణయం తీసుకున్నట్లు పాక్ విదేశాంగశాఖ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ మంత్రి చేపట్టిన తొలి చైనా యాత్ర ఇదే. 'పాకిస్థాన్, చైనా, అఎ÷-గానిస్థాన్‌లు ప్రాంతీయ శాంతి, సుస్థిరత అభివృద్ధికి కట్టుబడి ఉంటాయి.
దౌత్య సంబంధాలు కొనసాగించడం, కమ్యూనికేషన్లను బలోపేతం చేసుకోవడం, అభివృద్ధి వంటివే కీలకమైనవి. చైనా-పాక్ ఆర్థిక నడవాను అఎ÷-గానిస్థాన్ వరకు పొడిగించేందుకు అంగీకరించారు' అని దార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాగా.. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్ లోని గ్వదర్ వరకు సాగే సిపెక్ చాలా కీలకమైందని చెబుతున్నారు. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధు శాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్‌లో భాగంగా గ్వదర్ రేవు నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే చైనా నౌకలు మలక్కా జలసంధిపై ఆధారపడటం తగ్గిపోతుందని చెబుతున్నారు. అయితే దీనిని భారత్ పూర్తిగా వ్యతిరేకించింది.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం.



ఐ ఎన్ బి టైమ్స్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి. 21/మే/ 2025
దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశలను కొనసాగిస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశాన్ని రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్తే బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు దోచిపెడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబం అంతా దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నారు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు బొమ్మల యాదగిరి గ్యదరి మధు కలీముద్దీన్ పూజల గోపి మార్క సతీష్ గౌడ్ దాస్ అంజయ్య వహాబ్ మెరుగు రాజు చండి శ్రీనివాస్. కవిత మార్క పద్మ రజిని సన సాయి ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## గురువారం నాడు సత్యవేడు లో మినీ మహానాడు

### ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డినేటర్ శ్రీపతి బాబు




ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు మే 21:తెలుగుదేశం పార్టీ ప్రతియేటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పసుపు పండుగ మహానాడు ను పురష్కరించుకుని సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో 22 .5.25. గురువారం స్థానిక వియంకె కళ్యాణ మండపంలో 'మినీ మహానాడు' జరగనుంది. ఇక్కడ జరగబోవు మిని మహానాడు కు సంబంధించిన ఏర్పాట్లును స్థానిక నాయకులతో కలిసి పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డినేటర్ శ్రీపతి బాబు పర్యవేక్షిస్తున్నారు.మీని మహానాడుకు సత్యవేడు నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన టిడిపి పార్టీ శ్రేణులు నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు ను పగడ్బందిగా చేస్తున్నట్లు పరిశీలకు చంద్రశేఖర్ నాయుడు మీడియాతో అన్నారు.

స్వాగతం సుస్వాగతం

సత్యవేడులో జరిగే మినీ మహానాడు కి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఇదే మా ఆహ్వానం అంటూ టిడిపి నియోజకవర్గ పరిశీలకులు,చంద్రశేఖర్ నాయుడు కోఆర్డినేటర్ తిరుపతి బాబు పేర్కొన్నారు. గురువారం నాడు అనగా 22-05-2025 తేది నా మధ్యాహ్నం రెండు గంటల నుండి సత్యవేడు పట్టణంలోని లోని మస్థాన్ (వి.ఎం.కె) .కళ్యాణ మండపంలో జరగబోయే మినీ మహానాడు కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు, వరదయ్యపాలెం, కే వి బి పురం, బి ఎన్ కండ్రిగ, నాగలాపురం, పిచ్చాటూరు , నారాయణవనం మండలాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ కి చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ, అభిమానులు పాల్గొని మినీ మహానాడు ను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ , తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ , రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు అతిథులుగా విచ్చేయుచున్నారు.

## అధైర్యపడకండి.. అండగా ఉంటాం..!



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి మే:21ఇటీవల వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శిరిగిరిపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి సూరిబాబు, నాగరాజు, రాజులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పరామర్శించారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని, ఎమ్మెల్యే జూలకంటి కలిసి ధైర్యం చెప్పారు. హాస్పటల్లో అందుతున్న చికిత్స వివరాలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడకండి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బలహీన వర్గాలకు వెన్నుదండు అన్నా ఎన్టీఆర్..!

### ...చంద్రయ్య,జల్లయ్య త్యాగాలు మరువనివి..!-...జిల్లా మహానాడులో ఎమ్మెల్యే జూలకంటి..!

ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల నియోజకవర్గ ప్రతినిధి మే 21:చైతన్యవంతమైన రాజకీయాలకు వేదిక తెలుగుదేశం పార్టీ అయితే బలహీన వర్గాలకు వెన్నుదండు అన్న ఎన్టీఆర్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటిం చారు. బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట, భువనచంద్ర టౌన్ హాల్ నందు జరిగిన పల్నాడు జిల్లా స్థాయి మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, ఆయన మాట్లాడారు. దేశ రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణ తీసుకొచ్చిన పార్టీ.. టీడీపీ అని గుర్తు చేశారు.ప్రజాహితం కోసం అన్న ఎన్టీఆర్ అనునిత్యం పరితపించారని చెప్పుకొచ్చారు. పేదలకు ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందించేందుకు అహర్నిశలు పాటు పడ్డారని వివరించారు.
సమాజంలో సగభాగమైన ఆడబిడ్డలకి ఆస్తిలో సమాన హక్కు కల్పించి..,నవ సంస్కరణలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఆ మహనీయుడు వేసిన బాటల్లోనే పార్టీ అధినేత చంద్రబాబు,లోకేష్ అనుసరిస్తున్నారని చెప్పుకొచ్చారు. నిరంతర శ్రామికుడు, అలుపెరుగని పోరాట యోధుడు చంద్రబాబు అని కొనియాడారు. డెభై ఐదు ఏళ్ల వయస్సు లో ఆయన కృషి, పట్టుదల చూసి కేడర్ చాలా నేర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కోసం.. రాష్ట్రాభివృద్ధి కోసం.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పునరుద్ఘాటించారు. నవతర పరిపాలనకు ఆధునిక సాంకేతికతను జోడించి.., అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కడప జిల్లా వేదికగా ఎంతో ఘనంగా జరగనున్న మహానాడు కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

**చంద్రయ్య..,జల్లయ్య త్యాగాలు మరువనివి..!**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన చంద్రయ్య,జల్లయ్య త్యాగాలు మరువనివి అని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు పార్టీ



తప్పకుండా ఆదుకుంటుందని వివరించారు. పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య ను గుర్తు చేసుకుంటూ ఆయన కుమారుడు వీరాంజనేయులు కు ప్రభుత్వ ఉద్యోగం అందజేసి చంద్రబాబు ఆదుకు న్నారన్నారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ బాబు, టిడిపి ముఖ్యనేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ యుగ పురుషుడు నందమూరి తారక రామారావు - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



ఐ ఎన్ బి టైమ్స్ నాయుడుపేట మే 21:
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ మహానటుడు, యుగపురుషుడు నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీ తెలుగువారి ఆత్మగౌరవం కొరకు తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఆనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతకు, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలను, బాధలను తెలుసుకొని వెన్నంటే నిలిచిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేసి ప్రతి పల్లెలో, ప్రతి గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్రలో ముందుకు సాగారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని మరచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి ఇబ్బందికి గురి చేసారని అయినా సరే కార్యకర్తలు ఎక్కడ తగ్గకుండా తెలుగుదేశం పార్టీ గెలిచేందుకు అహర్నిశలు కృషి చేశారని, అలాంటి కార్యకర్తలను పార్టీ ఎన్నడు దూరం చేసుకోదని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ %ద%తిరుపతి జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ బిర్యాని హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గారు



ఐ ఎన్ బి టైమ్స్ నారాయణఖేడ్ మే 21
నారాయణఖేడ్ పట్టణంలో మోహన్ నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఫైసి బిర్యాని హెూటల్ ను ప్రారంభించి వారికి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం, సంతోష్ కురుమ, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.


## శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి హుూండీ ఆదాయం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి మే 21:
పల్నాడు జిల్లా, దుర్గి మండల పరిధిలోని అడిగోప్పల గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుూండీ కానుకలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త శ్రీయుత యాగంటి వెంకటేశ్వర్లు వారి అధ్యక్షతన లెక్కించగా రూ 31,30,423/-
ఆదాయము మరియు బంగారం 0.008.000 గ్రాములు, వెండి 0.384.000 గ్రాములు వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాణాధికారి శ్రీమతి %ూ%.సైదమ్మ బాయి తెలిపారు. 57 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుూండీల్లో సమర్పించుకున్నారు. సోమవారం ఆలయ ముఖ మండపంలో పర్యవేక్షణాధికారిగా పేటస్నెగండ్ల గ్రూప్ టెంపుల్స్, కార్యనిర్వహణాధికారి %జష్ట్ర% .శివ నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో హుూండీల లెక్కింపు చేపట్టారు.. హుండీ లెక్కింపులో బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు రెవిన్యూ సిబ్బంది ఘన సత్కారం-సాదర స్వాగతం

### - తహశీల్ధార్ న్యాయం చేస్తాడని ఎదురుచూస్తున్న కాట్రపల్లి చెంగమ్మ లాంటి సామాన్యులు
### -నూతన తహశీల్దార్ కు సమస్యల స్వాగతం



ఐ ఎన్ బి టైమ్స్ వరదయ్య పాలెం ,మే 21:వర దయ్యపాలెం మం డలానికి బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్ధార్ ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి కి సమస్యలతో కూడిన స్వాగతం లభించింది.మండలంలో పలు భూవివాదాలు, పౌర సేవలలో ఆలస్యం,రెవెన్యూ శాఖ సంబంధిత సమస్యలు ఆయన కోసం ఎదురు చూశాయి. ప్రజలు నూతన తహశీల్ధార్‌ను కలిసి తమ బాధలను వ్యక్తపరి చారు. ముఖ్యంగా పట్టాదారుల పాస్‌బుక్ జారీ, వ్యవసాయ భూముల సర్వేలో జాప్యం, మరియు స్థానిక స్థాయిలో అవినీతి ఆరోపణలు ప్రముఖంగా ఉన్నాయి. తహశీల్దార్ ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి స్పందిస్తూ, "ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.అధికారుల మధ్య సమన్వయం కల్పించి, ప్రజలకు పారదర్శక సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.

## సంపాదకీయం

# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్దారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్దమే కాదు..చిన్న యుద్దమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్–పాకిస్తాన్ ఘర్షణలతో అర్దాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్దమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్గ÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టిపారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్దం.,.మోడీ యుద్దం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

# నా ఎదుగుదలను ఓర్చుకోలేక రాజకీయ కక్షతోటి ఆర్థిక లావాదేవీల విషయాలలో నాకు డబ్బులు ఎగ్గొట్టాలనే దురుద్దేశంతో తప్పుడు కేసులను బనాయించిన పూసపాటి వెంకటరమణ మరియు మీడియా ప్రతినిధి కల్లూరి హేమాద్రిపై కఠిన చర్యలు తీసుకోవాలి




ఐ ఎన్ బి టైమ్స్ తిరుపతి మే 21:
పూసపాటి వెంకటరమణ అనే వ్యక్తి మా జాబ్కాం మ్యాన్పవర్ సంస్థ నుండి 21.10.2024న కిసాన్ సభ రైతుల ప్రాజెక్టు నిమిత్తమై అగ్రిమెంట్ చేసి ఇచ్చారు. అందుకొరకు సెక్యూరిటీ డిపాజిట్ నిమిత్తం దశలవారీగా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. 7 నెలలు గడుస్తున్నా పని ప్రారంభించకుండా కాలయాపన చేసి, తప్పించుకొని తిరుగుతుండడంతో ఈ విషయాన్ని పలుమార్లు వారి కుటుంబ సభ్యులకు అతనికి చెప్పడం జరిగింది. అయిననూ ఇవ్వకపోవడంతో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు నీరు గట్టు నగేష్ పూసపాటి వెంకటరమణ చేతిలో మోసపోయానని ఈ విషయాన్ని తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీకి 21.04.2025వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్సెల్) నందు ఫిర్యాదు చేశాను. ఎస్వీ యూనివర్శిటీ పోలీసువారు సదరు వెంకటరమణను పిలిపించి, విచారించారు.
డబ్బు ఎగ్గొట్టాలనే దురుద్దేశంతో 28.04.2025వ తారీఖున ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ నందు నగేష్ పై వారి కుటుంబ సభ్యుల నుండి తప్పుడు ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయించారు.
అలాగే 18.05.2025 తేదిన ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు కూడా మరొక తప్పుడు ఫిర్యాదు పూసపాటి వెంకటరమణ చేయించి కిడ్నాప్ కేసును నమోదు చేయించారు. ఇదంతా మీడియా ప్రతినిధి అయిన కల్లూరి హేమాద్రి జోక్యం చేసుకొని కుట్రతోటి చేయిస్తున్నాడు. నగేష్తో పూసపాటి వెంకటరమణ 27.02.2025వ తారీఖున కడప నుండి తిరుపతికి రైల్వేస్టేషన్కు వస్తున్నాను, నావద్ద బండి లేదు, ఆఫీసుకు వెళ్లి అన్ని విషయాలు మాట్లాడుకొని మీ డబ్బులు సెటిల్ చేస్తాను అని చెప్పాడు. అందుకు నగేష్ తన మోటర్ బైక్ తీసుకొని రైల్వేస్టేషన్కు వచ్చి అతన్ని తీసుకొని ఎల్.ఎస్.నగర్ లో గల ఆఫీసుకు తీసుకెళ్లగా అక్కడ తనుడబ్బులు ఇవ్వాల్సిన స్టాఫ్ వున్నారు, వారందరి వద్ద పరువు పోతుంది, తన ప్లాటు శ్రీనివాస మంగాపురం వెనుక వున్నది, అక్కడికి పరిచయం చేసిన వారిని తీసుకురండి, అక్కడే సెటిల్ చేస్తానని చెప్పడంతో, శ్రీనివాస మంగాపురం గుడి వెనుక హైవే రోడ్డుపై కూర్చొని మాట్లాడుతుండగా పూసపాటి వెంకటరమణ ఒక ప్రణాళిక ప్రకారం వారి కుటుంబ సభ్యులకు, ఈస్ట్ పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించి తనను కిడ్నాప్ చేశారని చెప్పడంతో పోలీసువారు వచ్చి ఈస్ట్ పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి, విచారించగా ఎటువంటి కిడ్నాప్ చేయలేదని, తను వారికి డబ్బులు ఇవ్వాలి, నెల రోజుల్లో సెటిల్ చేస్తానని ఈస్ట్ పోలీస్ స్టేషన్లో అంగీకరించి, దీనిపై ఎటువంటి చర్యలు అవసరం లేదని వ్రాయించి వెళ్లారు. తను డబ్బులు తిరిగి చెల్లిస్తానని పూసపాటి వెంకటరమణ 28.04.2025వ తారీఖున చెల్లుబాటు అయ్యేటట్లు అక్షరాలా 10 లక్షల రూపాయలు చెక్కును ఇచ్చినారు.ఇప్పుడు నగేష్ ను బ్లాక్మెయిల్ చేసి, కల్లూరి హేమాద్రి పూసపాటి వెంకటరమణ 'వారి కుటుంబ సభ్యులైన పూసపాటి వరలక్ష్మి, పూసపాటి ప్రియాంక, పూసపాటి విష్ణు మరియు న్యాయవాధి రాజగోపాల్, కుట్రపన్ని తన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక నగేష్ వ్యక్తిగత వ్యాపార విషయాలను సమాజానికి మరియు పలు సోషియల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో నగేష్ గురించి తప్పుగా ప్రచారం చేస్తూ, పలు తప్పుడు ఫిర్యాదులతో ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ నందు, ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు మరల నగేష్ కు సంబంధం లేని సదుం స్టేషన్లో కూడా కేసులు నమోదు చేయిస్తాం, మహిళలతో కేసులు పెట్టిస్తాం, నీ రాజకీయ జీవితం లేకుండా చేస్తాం, నీ డబ్బులు వెనకకి ఇవ్వం, నిన్ను చంపేస్తాం, నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో, నా వెనుక పోలీసువారు, రాజకీయ నాయకులు, మీడియా వుంది నన్ను గెలుక్కున్నావు, నీ అంతు చూస్తానని కల్లూరి హేమాద్రి బెదిరిస్తున్నారు.
నగేష్ ఇంతవరకు సమాజంలో గౌరవ ప్రదంగా, తన స్వశక్తితో పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ, రాజకీయంగా ఎదుగుతున్న నేపథ్యాన్ని జీర్ణించు కోలేక, తప్పుడు కథనాలు, ఫిర్యాదులు చేయిస్తు న్నారు, తన శ్రేయోభిలాషులు, సమాజహితులు గ్రహించగలరు. పూసపాటి వెంకటరమణ లాంటి చీటింగ్ వ్యక్తుల చేత తను మోసపోయాను, నాలాంటి బాధితులు రాయలసీమ జిల్లాలలో 300 మంది పైగా వున్నారు, ఇట్లాంటి మోసగాళ్ళకు సపోర్టు చేస్తున్న కల్లూరు హేమాద్రి, న్యాయవాది రాజగోపాల్ గ్రహించగలరు. లేనిఎడల న్యాయబద్ధంగా మీ అందరిపై పరువు నష్టం దావాలను చేయిస్తానని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని మీడియా ద్వారా తెలియజేస్తున్నాను. కావున పాత్రికేయులు, తిరుపతి ఎస్పీ తక్షణమే కల్లూరి హేమాద్రిని, పూసపాటి వెంకటరమణ వారి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించి, తన లాంటి బాధితులకు అండగా నిలవాలని పత్రికాముఖంగా కోరుకుంటున్నాను అని నీరుగట్టు నగేష్ అన్నారు.

## ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా

- అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు చివాట్లు
- బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మే21 హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు. ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. 'అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది.

# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

## ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే- తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్







న్యూఢిల్లీ,మే21 భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకర ణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ూజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ూజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.




# విదేశీ కంపెనీలపై పారాహుషార్

న్యూఢిల్లీ: దొడ్డి దారిన భారత కంపెనీలను చేజిక్కించుకునే విదేశీ కంపెనీలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలనూ సమీక్షిస్తున్నట్లు సమాచారం. దాదాపు తుది దశకు చేరిన కొత్త నిబంధనలను ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని భావిస్తున్నారు. చైనాతో సహా భారత్‌తో భూ, సముద్ర సరిహద్దులు ఉన్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డీఐపై ఇప్పటికే అనేక ఆంక్షలు ఉన్నాయి.

ఈ కంపెనీలు భారత్‌లో సొంత కంపెనీలు పెట్టాలన్నా లేదా స్థానిక సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయినా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు దొడ్డి దారిన దేశీయ కంపెనీల




ముసుగులో భారత్‌లో తమ సొంత వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# తగ్గిన ధరలకు బ్రేక్.. మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు



దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే ఓసారి ఈ రేట్లను తెలుసుకుని వెళ్లండి. ఎందుకంటే గత కొన్ని రోజులుగా తగ్గిన పసిడి ధరలకు బ్రేక్ పడింది. ఈ క్రమంలో మే 20, 2025న బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు ) ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 400 పెరిగి రూ.95,520 స్థాయికి చేరుకుంది. 22 క్యారెట్ పసిడి ధర 10 గ్రాములకు రూ.370 పెరిగి రూ. 87,560కు చేరింది. మరోవైపు ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.95,670 కాగా, 22 క్యారెట్ పసిడి ధర 10 గ్రాములకు రూ. 87,710గా కలదు.

### నేటి వెండి ధరలు..

ఇదే సమయంలో వెండి ధరలు కూడా భారీగా పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో మే 20 నాటికి ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1300 పెరిగి రూ.98,100కు చేరింది. ఇక హైదరాబాద్, వరంగల్, విజయవాడ, తిరుపతిలో కేజీ వెండి రేటు రూ.1,09,000గా ఉంది. అంతేకాదు చెన్నై, కేరళ, భోపాల్ వంటి ప్రాంతాల్లో కూడా వెండి ధరలు రూ.1,09,000గా ఉన్నాయి. మరోవైపు సోలాపూర్, నోయిడా, నాసిక్, మైసూర్, సూరత్, నాగ్ పూర్, పాట్నా, జైపూర్, ముంబై ప్రాంతాల్లో కిలో వెండి ధరలు రూ. 98,100గా కలవు.

### స్వచ్ఛమైన బంగారాన్ని ఎలా గుర్తించాలి

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతరా జతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 24 క్యారెట్ల బంగారం అత్యంత స్వచ్ఛమైనది అయినప్పటికీ, 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేం. అందుకే చాలా మంది దుకాణదారులు 22 క్యారెట్లలో బంగారాన్ని అమ్ముతారు.


# భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన

భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక రంగంలో తమ వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. అందుకు సంబంధించిన చర్చల గురించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన మొదటి దశ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడంపై భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ లుట్నిక్ వాషింగ్టన్‌లో నేడు (మంగళవారం) సమావేశమయ్యారు. ఈ విషయాన్ని



పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ చిత్రాన్ని పోస్ట్ చేసి తెలిపారు. ఫస్ట్ ఫేస్ చర్చలు పూర్తి చేసే దిశగా మంచి చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడానికి చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం, అమెరికా తమ ఆర్థిక సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి.

# పొట్టను పట్టించుకుందాం



**మన శరీరాలకు పోషణ మనం తినే ఆహారం నుంచే లభిస్తుంది. శరీరం బాగుండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇప్పుడు చాలామంది జంక్ ఫుడ్, రిఫైన్డ్ పిండి, చక్కెరలు, ఉప్పు, రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఆహారాలు జీర్ణ సమస్యలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు బాటలు వేస్తాయి. అంతేకాదు మసాలా, వేపుడు ఆహారాలు కూడా పొట్టలో అసౌకర్యం కలుగజేస్తాయి. కాబట్టి, పొట్టకు మేలు చేసే ఆహారాన్ని మన భోజనంలో భాగం చేసుకోవాలి.**

యోగర్ట్: పొట్ట ఆరోగ్యానికి యోగర్ట్ మంచి ఆహారం. రోజూ యోగర్ట్ తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలను అధిగమించవచ్చు. ఉదయం వేళలో, మధ్యాహ్నం భోజన సమయంలో యోగర్ట్ తీసుకోవడం మంచిది.

హెూల్ గ్రెయిన్స్: ముతక ధాన్యాలు (హెూల్‌గ్రెయిన్స్) పొట్టకు మేలుచేసేవిగా పరిగణిస్తారు. గోధుమలు, ఓట్స్, బియ్యం, ఇతర హెూల్‌గ్రేన్స్ నుంచి ఆహారం తీసుకోవాలి. ఇవి పొట్టకు మంచివి. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

అరటిపండు: బాగా మాగిన అరటిపండు పొట్టకు ఎంతో మేలుచేస్తుంది. ఇందులో పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం వల్ల అరుగుదల మెరుగుపడుతుంది. ఎన్నో పొట్ట సమస్యలు కూడా పారిపోతాయి. అరటిపండు తినడం పొట్టకు సంబంధించిన గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలను తగ్గిస్తుంది.

బొప్పడిపండు: బొప్పడిపండు అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. పొట్టను శుభ్రం చేసే పోషకాలకు ఇది గని. అలా బొప్పడిపండు మలబద్ధకాన్ని నివారిస్తుంది. అరుగుదల మొదలుకుని గుండెలో మంట, అజీర్తి తదితర సమస్యలను దూరం చేస్తుంది.

అల్లం: అల్లాన్ని పొట్టకు మేలుచేసేదిగా పరిగణిస్తారు. వికారం, కడుపునొప్పితో బాధపడుతున్నవాళ్లకు అల్లం మంచిది. రోజువారీగా భోజనంలో ఏదో విధంగా అల్లాన్ని చేర్చుకోవడం మంచిది.

# గౌట్‌కు మందు కాకరకాయ

**గౌట్‌కు మందు కాకరకాయ ప్రస్తుతం మనదేశంలో చాలామంది యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడుతున్నారు. మన శరీరంలో ప్యూరిన్ అనే మూలకం విచ్ఛిన్నం వల్ల యూరిక్ ఆమ్లం తయారవుతుంది. ఇది రక్తం ద్వారా కిడ్నీలకు చేరుతుంది. మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుంది.**



ప్రస్తుతం మనదేశంలో చాలామంది యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడుతున్నారు. మన శరీరంలో ప్యూరిన్ అనే మూలకం విచ్ఛిన్నం వల్ల యూరిక్ ఆమ్లం తయారవుతుంది. ఇది రక్తం ద్వారా కిడ్నీలకు చేరుతుంది. మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుంది. అయితే, యూరిక్ ఆమ్లం మూత్రంలో బయటికి వెళ్లనప్పుడు శరీరంలో దాని పరిమాణం పెరుగుతూ వస్తుంది. దీనివల్ల కీళ్లనొప్పులు వస్తాయి. లేవడం, కూర్చోవడం కష్టమైపోతుంది. దీన్నే గౌట్ అని పిలుస్తారు.యూరిక్ ఆమ్లం పేరుకోవడం వల్ల గుండెజబ్బులు, అధిక రక్తపోటు, కిడ్నీలో రాళ్లు, ఆర్థరైటిస్ లాంటి సమస్యలూ తలెత్తుతాయి. కాబట్టి, దీన్ని సరైన సమయంలో గుర్తించి అదుపులో పెట్టుకోవాలి. ఈ దిశగా కాకరకాయ జ్యూస్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఆహార విధానంలో ఏవైనా మార్పులు చేసుకోవడానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరి.

కాకరకాయ జ్యూస్ ప్రయోజనాలు

### ఏంటో చూద్దాం

యూరిక్ ఆమ్లం తగ్గింపులో కాకరలో ఔషధ గుణాలు అపారం. ఓ గ్లాసెడు కాకరకాయ రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయులు సహజంగానే తగ్గిపోతాయి. కాకరలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరాటిన్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. ఇవి గౌట్ నివారణలో దోహదపడతాయి.


మధుమేహానికి మందుగా

మధుమేహం నియంత్రణలో కూడా కాకరకాయ ఎంతో ప్రయోజనకారి. విటమిన్ ఎ, సి, బీటా కెరాటిన్, ఇతర మినరల్స్, ఫైబర్ వల్ల ఇది ఇన్సులిన్‌లా పనిచేస్తుంది. రక్తంలో పెరిగే చక్కెర స్థాయుల నిర్వహణలో గొప్పగా ఉపయోగపడుతుంది.

### లా తీసుకోవాలి?

ప్రతిరోజూ పొద్దునే పరగడుపున ఓ సగం కప్పు కాకరకాయ జ్యూస్ తీసుకోవాలి. దీనికి సైంధవ లవణం, లేదంటే నిమ్మరసం కలుపుకొంటే చేదు తగ్గుతుంది. గౌట్, ఆర్థరైటిస్ సమస్యల విషయంలో కాకరకాయ జ్యూస్ మేలుచేస్తుంది. జ్యూస్ ఒక్కటి మాత్రమే కాకుండా, కాకరకాయతో రకరకాల కూరలు చేసుకుని తినడమూ మంచిదే. కాకరకాయ పొడి కూడా తీసుకోవచ్చు. దీనికోసం కాకరకాయను బాగా కడగాలి. ఆ తర్వాత దాన్ని ముక్కలుగా చేసి, నీడలో ఆరబెట్టాలి. ఆ తర్వాత వాటిని నూరి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని రోజూ పొద్దునే సగం టీస్పూన్ గానీ, టీస్పూన్ గానీ నీళ్లతో కలుపుకొని సేవించాలి.

# హరిహర వీరమల్లు నుంచి మరో పాట




## అసుర హననం అంటూ..పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?



# సత్యాగ్రహి ఆగిపోవడానికి పలు కారణాలు

## నిర్మాత ఎంఏం రత్నం వెల్లడి

ప్రస్తుతం పవన్ కల్యాణ్ లైనప్ లో 'ఓజీ', 'ఉస్తాద్ భగత్ సింగ్' లతో పాటు, 'హరిహర వీరమల్లు' సినిమాలున్నాయి. ఇందులో జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. కాగా పార్ట్-1 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ థర్డ్ సింగిల్ అసుర హననం లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఒక యోధుడు పైకి వస్తాడు. ఒక వారసత్వం ప్రారంభమవుతుంది. ధర్మం కోసం యుద్ధం ప్రారంభం కానుంది.. అంటూ విడుదల చేసిన ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఇందులో భాగంగా ఈ మూవీ నిర్మాత ఏఏమ్ రత్నం మాట్లాడుతూ.. గతంలో పవన్ తో అనుకున్న'సత్యాగ్రహి' సినిమా ఆగిపోవడానికి గల కారణం తెలిపారు. పవన్ కళ్యాన్ కెరీర్ లో చాలా సినిమాలు సెట్స్ మీదకు వెళ్లి ఆగిపోయాయి. అందులో 'సత్యాగ్రహి' కూడా ఒకటి. ఏఎమ్ రత్నం నిర్మాణ సారథ్యంలో ఘనంగా ఈ సినిమా ప్రారంభమైనప్పటి ఏమైందో తెలియదు కానీ అనూహ్యంగా సినిమా ఆగిపోయింది.



## మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.





# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

## ఆగస్టులో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఫి జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.

# అవకాశాలు రాకుండా తొక్కేశారు





## దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝూన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝూన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.